బాలికల ఉన్నత పాఠశాల గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య దినోత్సవంకు ముఖ్య అతిథులుగా మంత్రులు సీతక్క, ప్రభాకర్...




# PCW
# తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఇంటికి మూల స్తంభం మహిళలే...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 276 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 01 అక్టోబర్ 2024




## కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే ఫొటో తీయండి: సీఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు.కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అక్టోబరు 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. " రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. కొత్త సభ్యులకు జత చేసి, చనిపోయిన వారిని తొలగించాలి. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన వివరాలతో నివేదిక తయారు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం సూచించారు.

## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి

వివరాలు 2లో

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి



2లో

## తెలంగాణ డీఎస్సీ..
### అక్టోబర్ 1 నుంచే సర్టిఫికెట్ వెరిఫికేషన్




**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ డీఎస్సీ ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. అయితే డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ మంగళవారం ప్రారంభంకానుంది.అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యా డైరెక్టర్ నరసింహారెడ్డి ప్రకటించారు. 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు. మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు చరవాణిలో (ఎస్ఎంఎస్) రూపంలో సమాచారం అందించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి జాబితా డీఈఓలు ప్రకటిస్తారని తెలిపారు. అభ్యర్థులు డీఈఓలు గుర్తించిన కేంద్రాల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల ఫొటో కాపీలతో హాజరుకావాలని స్పష్టం చేశారు.

## కెసిఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు

**ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం**
**బిజెపి రైతు దీక్షలో ఎంపి రఘునందన్ రావు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామిలు ఇచ్చి రైతులను మోసం చేశారని.. దీంతో ఎందరో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలను కనీసం పరామర్శించని బీఆర్ఎస్ నేతలు ఇవ్వాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ అదే విధానాన్ని అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. సోమవారంఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పంట నష్టపోతే ఆదుకునేందుకు ఫసల్ బీమాను కేంద్రం తీసుకువస్తే.. కేసీఆర్ ఎందుకు తెలంగాణలో అమలు చేయనివ్వ లేదని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత అపఖ్యాతి మూటగట్టుకుందో.. 10 నెలల్లో కాంగ్రెస్

వివరాలు 2లో

## నీ అయ్య జాగీరు కాదు..!
### - సీఎం రేవంత్‌పై కేటీఆర్ గరం గరం..



**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారి ఇండ్లను కూలగొడుతామంటే.. నీ అయ్య జాగీరు కాదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ హైడ్రా కూల్చివేతల విషయంలో హైకోర్టులో కొంత రిలీఫ్ వచ్చిందన్నారు. 'హైడ్రా కమిషనర్ ప్రభుత్వ అధికారి అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మీరు మాట్లాడే మాటలు నేను కూడా విన్నాను. హైడ్రాను అడ్డుకుంటే భవిష్యత్‌లో హైదరాబాద్ మునిగేపోతదని మాట్లాడుతున్నరు. వీళ్లు లేనప్పుడు హైదరాబాద్ లేనే లేదు.. వీళ్లు వచ్చినంకనే హైదరాబాద్‌ను చక్కదిద్దుతున్నం అన్నట్లుగా బిల్డప్ ఇస్తున్నరు.మీరు విధ్వంసం చేయకపోతే చాలు. ఉన్న హైదరాబాద్‌ను ఉన్నట్లుగా ఉంచితే సరిపోతుంది. ఉన్న కంపెనీలు ఉంచండి. రియలెస్టేట్ రంగాన్ని దెబ్బతీయొద్దు. హైడ్రా దెబ్బకి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది. రూ.1150కోట్లు ఉన్నది రూ.750కోట్లకి పడిపోయింది. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు భయపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను మొదట్లోనే అడ్డుకోండి. 50 సంవత్సరాల కింద కట్టినవాటిని కూలగొడుతమంటే నీ అయ్యజాగీరు కాదని తెలియజేస్తున్నాం. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్నాం. రేపు అంబర్‌పేట, తర్వాత ఎల్‌బీనగర్ సహా అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తాం. పాతబస్తీలోని అన్ని ప్రాంతాల్లోనూ పర్యటిస్తాం' అన్నారు. **బ్రదర్‌ని కాపాడుకోవాలి.. పేదలకు కొట్టిపడేయాలి...** 'అందరికంటే అరాచకశక్తిని శ్రీధర్‌బాబు అడ్డుకోవాలి. అరాచకం అంటే అర్ధరాత్రి వెళ్లి

వివరాలు 2లో

## పరువునష్టం కేసులో అతిషి, కేజ్రీవాల్‌కు ఊరట




**న్యూఢిల్లీ:సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** క్రిమినల్ పరువునష్టం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ జాతీయ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఢిల్లీలో ఓటర్ల జాబితా నుంచి పలువురు పేర్లను తొలిగించారంటూ ఆరోపిస్తూ దిగువ కోర్టులో దాఖలైన క్రిమినల్ పరువునుష్టం కేసు విచారణపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది.కాగా ఢిల్లీ ఓటర్ల జాబితా నుంచి పలువురి పేర్లను తొలగించారంటూ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కేజ్రీవాల్, అతిషి, ఆప్ నేతలు సుశీల్ కుమార్ గుప్తా, మనోజ్ కుమార్‌లపై పరువునష్టం కేసు దాఖలైంది.ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆప్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో కేజ్రీవాల్, అతిషి సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకున్నారు.దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా ఢిల్లీ పోలీసులకు, ఫిర్యాదుదారు, బీజేపీ నేత రాజీవ్ బబ్బర్‌కు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం అరవింద్ కేజ్రీవాల్, అతిషిపై దిగువ కోర్టులో విచారణపై స్టే ఇచ్చింది.

## మూడో దశ పోలింగ్ నేడే...

- కశ్మీర్‌లో 17స్థానాల్లో మహిళా ఓటింగ్ శాతమే అధికం: ఈసీ



**న్యూఢిల్లీ:సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు విడతల పోలింగ్ ముగియగా.. మంగళవారం జరిగే మూడో దశ పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు రెండు దశల్లో 50 నియోజకవర్గాలకు నిర్వహించిన ఎన్నికల్లో 17 స్థానాల్లో పురుషులతో పోలిస్తే మహిళల ఓటింగ్ శాతం అధికంగా ఉన్నట్లు వెల్లడించారు.ఆఖరి దశలో 40 స్థానాలకు ఎన్నికలు జరగనుందని తెలిపారు. అక్టోబర్ 8న చేపట్టే లెక్కింపు ప్రక్రియలో ప్రతి రౌండ్ కౌంటింగ్ తర్వాత ప్రతి అభ్యర్థికి పోల్ అయిన ఓట్లను ప్రదర్శిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే నిబంధనలు అమల్లో ఉన్నాయన్నారు. కౌంటింగ్ విధానంపై జరుగుతోన్న తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మొద్దని కోరారు. మంగళవారం ఎన్నికలు జరగనున్న 40 స్థానాలకు 415మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 2060 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 20వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని విధులు నిర్వహించనున్నారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

## నిర్మలాసీతారామన్‌కు ఊరట
### ఎన్నికల బాండ్ల కేసుపై హైకోర్టు స్టే



2లో

# స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థుల ఆందోళన

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్, ఇతర సమస్యలపై ఓరుగల్లు విద్యార్థులు నడుం బిగించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద ధర్నాకు దిగారు. ముఖ్యమంత్రి గారు.. మా విద్యా శాఖ మంత్రి ఎవరు? మా విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా అంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ నిరసనలు తెలిపారు. పేదల ఇండ్లు కూలగొట్టడంలో ఉన్న శ్రద్ధ.. మా స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడంలో లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విద్యార్థులు ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని హన్మకొండ కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు యత్నించారు.

## ఎసిబి వలలో పశువైద్యాధికారి

**నల్గొండ,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** నల్గొండ జిల్లాలో అవినీతికి పాల్పడ్డ పశు వైద్యాధికారిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జిల్లాలోని చింతపల్లిలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ పాల్ జోసెఫ్ గౌతం సోమవారం రూ. 6 వేల లంచం తీసుకుంటుండడగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండలానికి చెందిన ఇద్దరు పశు యజమానులు తమ పశువులకు హెల్త్ వాల్యూయేషన్ సర్టిఫికేట్ కోసం చింతపల్లి వైద్యుడిని సంప్రదించారు. సదరు వైద్యుడు డబ్బులు డిమాండ్ చేయడంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం కార్యాలయంలో అసిస్టెంట్ సర్జన్ లంచం తీసుకుంటుండడగా పట్టుకున్నారు. వైద్యుడిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే 1064 అనే టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కెసిఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అంత మూట గట్టుకుందని విమర్శించారు. కేసీఆర్.. ఫామ్ హౌస్‌ను జాతికి అంకితం చేస్తావా? ఏం చేస్తావో తెలియదని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేసీఆర్ అవినీతి లక్ష కోట్లను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కక్కిస్తామని హెచ్చరించారు. నాడు పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారని.. కానీ ఇప్పుడు సిట్టింగ్ జడ్జి దొరకలేదా? రిటైర్ అయిన జడ్జితో సిట్ వేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ మూసీ సుందరీకరణ పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. తెలంగాణలో రైతుల సమస్యలు తీర్చడం బీజేపీకే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ఒక 420 అనే విషయం అందరికీ తెలుసునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు.

## దసరాకు ప్రత్యేక బస్సులు

**- అందుబాటులో 6వేల సర్వీసులు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 6,000 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. ఈ ప్రత్యేక బస్సులు ప్రస్తుత ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు, వివిధ ప్రాంతాలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేసేందుకు సర్వసాధారణ మైన మార్గాల్లో నడుపుతారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా బస్సు స్టేషన్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక సేవలు దసరా సమయంలో అనేక మందికి ప్రయోజనకరంగా ఉంటాయి, తద్వారా వారు ఈ పండుగను సుఖంగా జరుపుకోగలుగుతారు. అయితే.. హైదరాబాద్ శివారు నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

## మెట్రో ఆఫర్ గడువు మార్చి వరకు పొడిగింపు

**హైదరాబాద్,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైలు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రయాణికులకు అందిస్తున్న ఆఫర్లను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2025 మార్చి 31 వరకు ఆఫర్లను పొడిగించినట్లు సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం అందిస్తున్న సూపర్ సేవర్-59, స్టూడెంట్ పాస్, సూపర్ సేవర్ ఆఫ్ పీక్ ఆఫర్లను పొడిగించింది. అక్టోబర్ 6 నుంచి నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్లలో నామమాత్రపు పార్కింగ్ ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల సౌలభ్యం, భద్రత కోసమే ఈ రుసుము వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి తెలిపారు.

# బాలికల ఉన్నత పాఠశాల గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య దినోత్సవంకు ముఖ్య అతిథులుగా మంత్రులు సీతక్క, ప్రభాకర్...

**మానకొండూర్, సెప్టెంబర్ 30 (పిసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషణ దినోత్సవం సందర్భంగా పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమంముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.కార్యక్రమంలో పాల్గొన్న శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకటి కరుణ , డైరెక్టర్ క్రాంతి వెస్లి ,మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి ,కలెక్టర్ ప్రమేల సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ ఛాహత్ భాజ్ పెయ్ యూనిసేఫ్ ప్రతినిధి జలాల్ మరియు ఇతర అధికారులు పోషణ ఆరోగ్య జాతర సభా





ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించిన మంత్రులు సీతక్క , పొన్నం ప్రభాకర్ స్టాల్ లలో పిల్లల పోషణకు సంబంధించిన ఆహార పదార్థాలను రుచి చూసిన మంత్రులు ,అధికారులు..అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరం పరిశీలన చేసి అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు.

# ఇంటికి మూల స్తంభం మహిళలే...

**● మహిళా సాధికారత అంటే ఆర్థికంగా ఉండడమే కాదు ఆరోగ్యాంగా కూడా ఉండాలి ● మహిళలకు పోషణ, పోషకహారం, పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అత్యంత అవసరం ● ప్రతీ మహిళా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటికి మూల స్థంభం మహిళలే అని, మహిళలు ఆర్థికంగా బలంగా ఉండడంతోపాటు ఆరోగ్యాంగా కూడా ఉండాలని అప్పుడే దేనినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండగలమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు. పౌష్టిక ఆహార లోపం వల్ల రక్త హీనత, జనన శిశువు బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషణ, పోషకహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అభినదనీయమని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని పనులు సమర్థవంతంగా చేసుకోగలమని అన్నారు. మహిళలల్లో రొమ్ము క్యాన్సర్, గర్భశాయ క్యాన్సర్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, ఇలాంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలని లేకపోతే ప్రణాంతకం అయి ప్రాణాలకే ముప్పు వస్తుందని హెచ్చరించారు. మహిళలు ఎలాంటి భయందోళనలు లేకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీస్త్రీలు ఎలాంటి



ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

(మొదటి పేజీ తరువాయి)

బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహాత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత దిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

## నీ అయ్య జాగీరు కాదు..!

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇండ్లు కూలగొట్టడం. బ్రదర్‌ని కాపాడుకోవాలి.. పేదలను కొట్టిపడేయాలి. తిరుపతిరెడ్డి భద్రం గా ఉండాలి. అనుమల బ్రదర్స్ అందరూ నిక్షేపంగా ఉండాలే.. పేదలు మాత్రం రోడ్డుపై పడాలి. ఎల్‌బీనగర్ కొత్తపేటలో టేలాను బుల్డోజర్‌తో కొట్టేశారు. అది పైసాచికానందం. అరాచకం అంటే అదే. శ్రీధర్‌బాబు అంటే గౌరవం ఉండేది. నిన్నటి వ్యాఖ్యలతో ఆ గౌరవంపోయింది. కడుపు మండితే ప్రజలు తిడుతారు. మమ్మల్ని గతంలో తిట్టారు. మేం తిట్టినా పడ్డాం. మేం కట్టిన ప్రాజెక్టు ఏంటీ? కాళేశ్వరం. అందరికీ గౌరవంగా పురావాసం కల్పించాం. అందరినీ సంతృప్తి పరచడంతో ఇవాళ నీళ్లు హైదరాబాద్ వరకు వచ్చాయంటే అది కేసీఆర్ గొప్పతనం అమృత్ స్కామ్ జరిగిందంటే కదలరూ మెదల రు. చాలా అంశాల్లో గమనిస్తున్నాం. బీజేపీ ఎంపీలు.. కాంగ్రెస్ ఎంపీలకంటే ఎక్కువ ఉత్సాహం ప్రదర్శిస్తూ రేవంత్‌రెడ్డికి తప్పెటతాళాలు వేసుకుంటూ.. బ్రహ్మాండంగా చెక్క భజన చేసుకుంటూ తిరుగుతున్నరు. వాళ్ల నుంచి ఏం ఆశిస్తాం. భారతదేశంలో అతిపెద్ద కుంభకోణం. కాంగ్రెస్ పార్టీ వచ్చే జాతీయ ఎన్నికలకు రిజర్వ్ బ్యాంక్‌గా ఈ ప్రాజెక్టును వాడుకోవాలనుకుంటున్నది' అంటూ విమర్శించారు.

## నిర్మలాసీతారామన్‌కు ఊరట

**- ఎన్నికల బాండ్ల కేసుపై హైకోర్టు స్టే**



**బెంగళూరు, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల బాండ్ల కొనుగోలు చేయాలంటూ బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు బీజేపీ అగ్రనేతలకు సోమవారం కర్ణాటక హైకోర్టు భారీ ఊరట నిచ్చింది. ఈ కేసు విచారణను నిలిపివేస్తూ.. హైకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల బాండ్ల కొనుగోలు చేసేందుకు బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బీజేపీ అగ్రనేతలతోపాటు ఈడీ ఉన్నతాధికారులపై బెంగళూరులోని తిలక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని ప్రత్యేక కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తిలక్ నగర్ పీఎస్‌లో వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసేందుకు వివిధ సంస్థలను బెదిరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ అగ్రనేతలు, పలువురు ఈడీ ఉన్నతాధికారులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో వారిపై జ్ఞానధికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహ అధ్యక్షుడు అదర్ష్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించేందుకు ఆ స్టేషన్ పరిధిలోని పోలీసులు అభ్యంతరం తెలిపారు. దాంతో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టును ఆయన ఆశ్రయించి.. పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ కేసు విచారణ నిలిపి వేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ బీజేపీ కీలక నేతలు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. దాంతో సోమవారం హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల బాండ్ల బెదిరింపుల కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కటీల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు అదర్ష్ అయ్యార్ ఫిర్యాదు చేసిన విషయం విదితమే.

# నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్థిక చేయూత

- కడియం ఫౌండేషన్ ద్వారా 35వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కడియం



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కుసుమ శ్రీవల్లి కి ఇంజినీరింగ్ చదవడానికి సరైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి వెళ్ళగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థిని చదువుకు అవసరమైన కళాశాల ఫీజును కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు గతంలో బీటెక్ మొదటి సంవత్సరం కళాశాల ఫీజు రూ. 35వేల రూపాయలు అందజేశారు. ఇప్పుడు బీటెక్ రెండవ సంవత్సరానికి సంబందించిన కళాశాల ఫీజు ను విద్యార్థిని శ్రీవల్లి కి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తమ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని తన చదువుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి, కడియం ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార సంఘం మార్ట్‌నీ ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు సేవా సహకార సంఘం నందనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ (FSCS మార్ట్)ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ప్రారంభించారు. అనంతరం నందనం రైతు సేవా సహకార సంఘం యొక్క 52 వ మహాజన సభ లో అద్యక్షులు రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందనం సొసైటీ మా సంఘ డైరెక్టర్లు, రైతుల సహకారాలతో లాభాల బాటలో నడుస్తుందనీ ఇప్పటికే ఐనవోలు ప్రారంభించిన మార్ట్ ఎంతో విజయవంతంగా నడుస్తుందని నగరానికి దీటుగా గ్రామమలలో రూరల్ మార్ట్ నడవలనే ఉద్దేశంతో సోమవారం నందనం రైతు సేవా సహకార సంఘం లో మార్ట్ నీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలతో రైతులకు అన్నిరకాల సేవలందిస్తూ సంఘం ఉమ్మడి జిల్లాల్లో ఉన్నత ప్రాధాన్యం సంతరించుకుని ముందుకు సాగడమే లక్ష్యం గా పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం నందనం సొసైటి పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది రైతులకు కర్షక మిత్ర లోన్ 56 లక్షల రూపాయల చెక్కులను రవీందర్ రావు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు బొమ్మినేనీ బుచ్చి రెడ్డి,బిర్రు పద్మ, కళకొట్ల ఏలేంద్ర, మాదారపు సంపత్ రావు, పూజారి రామచంద్రం, మోటే చిరంజీవి, రాజరపు కుమార్, సీఈఓ సంపత్,ఐనవోలు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రావణ్, నోడల్ అధికారి సునీల్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఅరెస్‌కు మహిళలని గౌరవించే సంస్కృతి లేదు...

- పది సంవత్సరాలలో మహిళలకు ఏనాడు గౌరవించలేదు
- మహిళా మంత్రి అని చూడకుండా కొండ సురేఖ గారిని అవమానిస్తారా
- మీ తల్లిదండ్రులు మీకు ఇదే నేర్పిన సంస్కృతినా
- బిఅరెస్ సోషల్ మీడియాపై కేసు నమోదు చేయాలి
- రాజకీయ లబ్ధి కోసం ఇంత నీచానికి దిగజార్చుతరా
- బిఅరెస్ మహిళా నాయకులు దీనిని సమర్థిస్తారా
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్

**సిద్ధిపేట, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీఅరెస్ పార్టీ నాయకులకు మహిళలని గౌరవించే సంస్కృతి లేదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలలో మహిళలను అనిచి వేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు యువతులపై అత్యాచారాలు జరిగినా పట్టించుకున్నా పాపాన పోలేదని అన్నారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ పై బిఅరెస్ నాయకులు దానిని తప్పుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో మహిళల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని మండి పడ్డారు. టిఆర్ఎస్ సోషల్ మీడియాపై కేసు నమోదు చేసి మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వారిపై నాన్ బై లేబుల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. మహిళ అని చూడకుండా సోషల్ మీడియాలో మంత్రి కొండ సురేఖ పై అవమానించిన వారికి వారి తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం ఇదేనా అని అన్నారు. తెలంగాణలో మహిళలను గౌరవించే సంస్కృతి ఉందని దానిని టిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి పశువుల్లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ఓపిక సహనం నశించిపోయాయని రాజకీయ లబ్ధికోసం మరింత నిజానికి దిగజారుతార అని మండిపడ్డారు. మహిళలపై టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో చేసిన ప్రచారంపై టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు సమర్థిస్తారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ గయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాథ్. పయ్యావుల నర్సింగ్ యాదవ్ నాజ్జులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఏడ్యూకేషన్, హెల్త్, సెల్ఫ్ ప్రొటెక్షన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు ఏడ్యుకేషన్, హెల్త్, సెల్ఫ్ ప్రొటెక్షన్ పై దృష్టి సారిస్తూనే సాంకేతికను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యా శాఖ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల హెల్త్ కార్డుల పంపిణీ కార్యకమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో పాల్గొని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు శరీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. థైరాయిడ్, పిసిఒడి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా కు అట్రాక్ట్ అవకుండా చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. ఐనవోలులో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆరోగ్య సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీఈవో వాసంతి, డీఎం అండ్ హెచ్ వో లలితా దేవి, ఎమ్మార్వో విక్రమ్, విద్యా, ఆరోగ్య శాఖ అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు సాధనకై ఐక్యంగా పోరాడాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




**బయ్యారం, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యు న్యూస్):** ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం పాలకులు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని హమాలీలకు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వేజేళ్ళ సైదులురావు భవనంలో బయ్యారం,కారుకొండ హమాలీ శాఖల మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ అనేక రకాల నిత్యావసర వస్తువులను ఎగుమతి, దిగుమతి చేస్తు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ రకాల హమాలీ కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. హమాలీ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు ?10,000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు, సహజ మరణం చెందిన వారికి ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతో ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బయ్యారం శాఖ కార్యదర్శిగా పతంగి పురుషోత్తం, కారుకొండ శాఖ కార్యదర్శిగా బాణోత్ శ్రీను లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, మోహన్, బాబు లాల్, హనుమంతు పెంటయ్య, రామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక: ఎంఈఓ కోడెపాక రఘుపతి



**చిట్యాల, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చిట్యాల హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు చదువు విద్యార్థులకు రెండు కళ్ళలాంటిమని అన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ భూపాలపల్లి లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచి అండర్ – 14 విభాగంలో ఓ రామ్ చరణ్ షాట్ పుట్ రన్నింగ్, అండర్ – 18 విభాగంలో ఎం సాయి చరణ్ షాట్ పుట్ అండర్ ఈనెల 7 8 తేదీలలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరగబోయే జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడల్లో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి బి రాజమౌళి సరళ దేవి నీలిమ రెడ్డి విజయలక్ష్మి సుజాత రామనారాయణ ఉస్మానాలి గడ్డం శంకర్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి బుజ్జమ్మ లలిత తదితరులు విద్యార్థులను అభినందించారు.

# హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటది...



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణకాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి.కనికరం లేని సర్కార్.. ఎక్కడ తమ ఇండ్లను కూల్చుతుందోనన్న భయంతో నాలుగైదు రోజులుగా కంటిమీద కునుకులేకుండా.. తిండి తినక.. ఏడుస్తూ వణుకుతున్న మూసీ సుందరీకరణ హైడ్రా బాధితులు.మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచంలాగా ఉంటుందనీ కరీంనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు గంగులా కమలాకర్ తెలిపారు.

# ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐనవోలులోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎంపీ కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో నాగేశ్వర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో టీం మేనేజర్‌గా ఎంపికైన ఆడెపు విష్ణు



**గంగాధర, సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లో ఈనెల 19న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన 15వ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని టీం మేనేజర్ గా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఆడెపు విష్ణు ఎంపికైన నట్లు తెలిపారు. కాగా కరాటే మాస్టర్ గా నరేంద్ర విద్యాలయం హై స్కూల్ లక్ష్మీదేవిపల్లి విద్యార్థుల కు కరాటే కోచ్ గా పనిచేస్తున్నందున పాఠశాల యాజమాన్యం జి.రాజేశం, గోపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో కోచ్ గా పనిచేస్తూ టీం మేనేజర్ గా ఎంపికైనందుకు హర్షం వ్యక్తం చేశారు. కాగా వాసవి విద్యాలయం నాచుపల్లి ప్రిన్సిపల్ సతీష్ అభినందిస్తూ సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జిఎం అక్బర్, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం...

**అదిలాబాద్ జిల్లా, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా నివాసి జిఎం అక్బర్, ఎమ్మెస్సీ ల్యాబ్ టెక్నీషియన్ (Gr–1) గత 33 సంవత్సరాలుగా పలు జిల్లాలలో సేవలందిం చారు.గతంలో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ క్వార్టర్స్ లో దీర్ఘ కాలంగా తన వృత్తితో సేవలందించినారు. ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలుగా ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజిలో విద్యార్థులకు శిక్షణ అందిస్తూ డాక్టర్ల మన్నేలను పొంది ఎందరో విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ రోజు సోమవారము 30–09–2024 నాడు డాక్టర్ జై సింగ్ రాథోడ్, డైరెక్టర్ ఆఫ్ రిమ్స్ మెడికల్ కాలేజి హయాంలో వారికి పూల గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఆఫీస్ స్టాఫ్ మరియు టీచింగ్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.



# నూతన మండల విద్యాధికారికి శుభాకాంక్షలు తెలిపిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు



**గంగాధర, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నూతన మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు తీసుకున్న ప్రభాకర్ రావు కు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల భాగస్వామ్యం తో అత్యుత్తమ విద్యాతో మండలానికి మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ప్రణాళిక తో కూడిన బోధన జరిగేట్లటు ఆయా పాఠశాల ల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యం మిట్టపెల్లి రాజశేఖర్, టి. మల్లయ్య,పి. లక్ష్మా రెడ్డి, సిహెచ్. వీరేశం, జి. రాజేశం, జి. అనంతరెడ్డి లు పాల్గొన్నారు.

# సాయి విన్నెర్సిడ్జి హై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ పండగ



**గంగాధర, సెప్టెంబర్ 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో తెలంగాణ బతుకమ్మ సంబరాలను ముందస్తుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లయ్య మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారుఈ బతుకమ్మ పండుగ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న కుచిరు సత్కారం





**గంగాధర, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాఈరోజు కరీంనగర్ రాంనగర్ లో వేదం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు చేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో అతిథిగా మేము సైతం యువజన ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న పాల్గొనడం జరిగింది. వేదం పాఠశాల అధ్యాపక బృందం చిరు సత్కారం చేశారు ధన్యవాదాలు వేధం పాఠశాల బృందానికి తెలిపినారు.

## టు వీలర్ స్కూల్ బస్, ఢీ: వ్యక్తి మృతి

**బయ్యారం, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి సంబంధించిన విద్యాభారతి పాఠశాల బస్సు ,టు వీలర్ వాహనం ఢీ కొని టు వీలర్ పై ప్రయాణిస్తున్న బయ్యారం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన సింగర బోయిన కృష్ణ ( 36) సోమవారం మృతి చెందినట్లు స్థానికులు తెలపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు టు వీలర్ వాహనంపై మహబూబాబాద్ వెలుతుండగా ,వెనుక నుండి విధ్యాభారతి ప్రయివేటు బస్సు బలంగా ఢీ కొనడంతో కృష్ణ మృతి చెందినట్లు తెలిపారు.వ్యక్తి మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.దీనిపై ఎస్ ఐ తిరుపతి వివరణ కోరగా బాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్థున్నట్లు తెలిపారు.



# తొర్రూర్ జడ్పీ హైస్కూల్ మైదానంలో భారీ ఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకున్న విద్యార్థులు

● సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ...



**తొర్రూర్, సెప్టెంబర్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మలను పేర్చి సంబురాలు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని, బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో,ప్రతీ ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉంది అని తెలిపారు.నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసింది అని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమం లో ప్రజలంతా కలిసికట్టుగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని నాటి కాంగ్రెస్‌పై ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు అని తెలిపారు.తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీ పోరాటం లో కీలక భూమిక పోషించిన బతుకమ్మ విశిష్టత ను నేటి తరం విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేసేందుకు ఏబీవీపి ఈ బతుకమ్మ ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కాగు నవీన్,రాజ్ కుమార్,సంతోష్,నూకల నవీన్, మహేష్,సాయి, గణేష్,రవి,విక్కి, సంతోష్, శ్రీనాథ్, మౌనిక,స్వప్న,మమత, అఖిల,పావని, నళిని నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి



**హుజూరాబాద్, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రిన్సిపల్ లచ్చయ్య హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన అద్భుతమైన విన్యాసాలకు అతిథులు ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.అనంతరం గ్రాండ్ కరాటే మాస్టర్ వెంకటేశం, మాస్టర్ ఎండి జలీల్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు, హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,ముప్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్. హుస్సేన్.ఎం.గోపాల్ రావు, వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వికలాంగుల పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రం 35వ వార్షికోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సీతక్క, ఎమ్మెల్యే...

**మానకొండూర్, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని ది కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల మరియు వృత్తి విద్యా శిక్షణా కేంద్రం 35 వ వార్షికోత్సవ వేడుకలు ..ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ చైర్మన్ సీపీఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి,మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకిటి కరుణ ,డైరెక్టర్ క్రాంతి వేస్లి , కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల దేశాయ్..మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల మరియు వృత్తి విద్యా శిక్షణా కేంద్రం ను పరిశీలించిన మంత్రులు..మానసిక విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ పై మంత్రుల ఆరా..వృత్తి శిక్షణ కేంద్రంలో పెపర్ ప్లేట్స్ పరిశ్రమ తయారీ లను పరిశీలించి విద్యార్థులను అభినందించిన మంత్రులు..మానసిక విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను చూసి అలరించిన మంత్రులు,ఎమ్మెల్యే.



# నగర పాలక సంస్థ అకౌంట్స్‌లో అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

● నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ● కమీషన్లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే బిల్లులు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి చర్యలు తీసుకునే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం ● కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరీంనగర్ నగర పాలక సంస్థ అకౌంట్స్ సెక్షన్ లో అధికారుల చేతివాటం మొదలైంది... ● చేతివాటానికి సంబంధించిన సాక్ష్యాధారాలు నా దగ్గర ఉన్నాయి




**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్న కొత్త కమీషనర్ బాధ్యతలు తీసుకునే వరకు పది కోట్ల యాభై లక్షల రూపాయలు కాంట్రాక్టర్లకు పేమెంట్ చేశారని, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు, నగర పాలక సంస్థ పై సుమారు 120 మంది కాంట్రాక్టర్లు ఆధారపడి జీవిస్తున్నారని. రెండు నుంచి మూడు సంవత్సరాలుగా పెట్టుబడి పెట్టి పనులు చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు... ఇప్పుడు కమీషన్ డబ్బులు ఎక్కడి నుండి తేవాలంటూ ఆవేదన చెందుతున్నారు. 15.30 కోట్ల పేమెంట్ పై కలెక్టర్... మున్సిపల్ కమిషనర్... ఇతర అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు శౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజి శ్రీనివాస్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీయూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్, 55డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్ బిఆర్ఎస్, పార్టీ నాయకులు నారాదాసు వసంత రావు, నాదిమ్ పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకగా నిలుస్తా!: ఎమ్మెల్సీ కోదండరాం

● కరీంనగర్లో ఎమ్మెల్సీ కోదండరాం సార్‌కి ఘన సన్మానం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** నూతనంగా ఎమ్మెల్సీ గా నియామకమై కరీంనగర్ కు తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం కు ఘనంగా పౌర సన్మానం జరిగింది. సోమవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా, విద్యార్థి, ఉద్యోగ,ఉపధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే ప్రజాస్వామిక వాతావరణం నెలకొంటుందని, తాను ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు సమర్పించారు. జర్నలిస్టులు పెండింగ్ లో వున్న తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంగం నరహరి జగ్గారెడ్డి, గోపాల్ రెడ్డి, టి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, తెలంగాణ జన సమితి నాయకులు బి.వెంకటమల్లయ్య, మార్వాడీ సుదర్శన్, రమణారెడ్డి, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఫయాజ్, జునేద్, సయీద్,కోటేశ్వర్, సదానంద్, తెలంగాణ జన సమితి నాయకులు అరికిల్ల స్రవంతి, మోరె గణేశ్, కర్రె సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద విధానాలపై పోరాటాలు చేయడమే సిపిఎం ధ్యేయం: జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**గార్ల, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ప్రతిఘటిస్తూ ఉద్యమాలు చేయడమే సిపిఎం లక్ష్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన శాఖ మహాసభలో శ్రీనివాస్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక మతోన్మాద విధానాలను ప్రజల మెదడులోకి ఎక్కిస్తూ ఏ ఆహారం తినాలో కూడా వాటి మీద ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అనేక రాష్ట్రాలలో మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని, మహిళ రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో మోడి ప్రభుత్వం విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు.ముందుగా సీనియర్ నాయకులు పైసా బిక్షం రెడ్డి ఎర్రజెండాను ఎగురవేశారు.ఈ సభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరి, మండల నాయకులు విపి వెంకటేశ్వర్లు, ఎ. సత్యవతి, నాయకులు ఎ రామకృష్ణ,వశ్యా,అశోక్,ఉపేందర్,నాగరాజు, నమ్మి, బుజ్జీ,నరసింహారావు తదితరులు ఉన్నారు.**- శాఖ కార్యదర్శి గా బాబు ఎన్నిక....** సిపిఎం సీతంపేట గ్రామ శాఖ కార్యదర్శిగా ధారావత్ బాబు ను ఆదివారం జరిగిన శాఖ మహాసభలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ శాఖ కార్యదర్శిగా ఎంపిక చేసిన జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



## సైబర్ మోసాల వలలో పడకండి జాగ్రత్త: రాష్ట్ర ఎసిసి ఉపాధ్యక్షులు ఉప్పుల రాజేందర్



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనం ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకొనే వరకు మనం అంటిపెట్టుకుని ఉండే వస్తువు మొబైల్ ఫోన్. ఇది మనకు ఎంత ఉపయోగకరమో సరిగా ఉపయోగించు కొనట్లయితే మన కొంపముంచుతుంది. ఆశలు చూపే మాటల వలల్లో పడకండి.మీరు ఈ రోజుల్లో వినేఉంటారు, ఫోన్ వస్తుంది, మనం ఏదో ఇబ్బందిలో ఉన్నట్లు గాని, మనమిత్రులు ఇబ్బందిలో ఉన్నట్లు గాని మన బంధువులు మన పిల్లలు చాలా ఇబ్బందిలో ఉన్నట్లు గాని మరి ఇంకేదో అతి ప్రమాదకరమైన పరిస్థితిలో మనం ఉన్నట్లుగాని చెప్పి వెంటనే తగు గట్టేక్కే సూచనలు ఇస్తామని లేకపోతే అనవసరమైన చిక్కుల్లో పడతారని భయాన్ని సృష్టిస్తారు. కేసులు కొనితేచ్చుకుంటారు ఎందుకు అని, బెయిల్ కూడా రాని కేసులు అవుతాయి అని కూడా భయపెట్టే మాటలు చెప్పుతారు. పోలీసులకు తెలిపితే ఇంకా ప్రమాదంలో పడతారు అని కూడా చెప్పుతారు. కావాలంటే ఈ ఫోన్‌కి ఫోన్ చేసి తెలుసుకోండి అని కూడా చెప్పుతారు,. ఆ నంబర్స్ కూడా మోసగాళ్ళవే.కావున ఎటువంటి పరిస్థిలో కూడా మీ యొక్క ఆధార్ వివరాలుకాని, బ్యాంకు ఖాతా వివరాలు కాని తెలుపకూడదు. ఓటిపి పొరపాటున కూడా చెప్పకూడదు. రెండవది లింక్ అస్సలు టచ్ కాని ఓపెన్ కూడా చేయకూడదు. చేసినట్లయితే మీరు చిక్కుల్లో పడ్డట్లే, మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ ఐనట్లే.ఇటువంటి పరిస్థితిలో వెంటనే ఫోన్ చేసి వివరాలు తెలిచేయండి , వెంటనే దగ్గరి పోలీస్ వారికి తెలియ చేయండి . ఎటువంటి భయం అవసరం లేదు . ఇటువంటి ఫోన్ కాల్స్ గురించి వెంటనే మీ మిత్రులకు, బంధువులకు చెప్పి వారిని కూడా అప్రమత్తం చేయండి. మీ బ్యాంకు వారిని వ్యక్తిగతముగా వెళ్లి ఖాతాలకు సంబంధించినంత వరకు తగు జాగ్రత్తలు సలహాలు తీసుకోండి.తస్మాత్ జాగ్రత

## రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

**● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్...**



**చిట్యాల,సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు 40 శాతం మాత్రమే జరిగింది మిగతా రైతులకు రైతులకు రుణమాఫీ కాక పోవడం వల్ల అయినా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు కానీ రైతుల ప్రభుత్వం పైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు లక్షల పైన ఉన్నటువంటి రైతులందరికీ రుణమాఫీ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని రెండు లక్షల పైన ఉన్న డబ్బులను బ్యాంకులో కట్టించుకునే విధంగా బ్యాంక్ అధికారులు చొరవ చూపాలని ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల పైన ఉన్నటువంటి రైతులకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేసి మిగతా డబ్బులను బ్యాంకులో కట్టే విధంగా బ్యాంక్ అధికారులు అవగాహన కల్పించాలని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు సంఘం జిల్లా నాయకులు కసర వేణి కుమార్ పులి రమణారెడ్డి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు చంద్రగిరి శంకర్ పాల్గొన్నారు.

## అనాదలకు ఆపన్న హస్తం అందిస్తున్న అల్వాల కుమార్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామ వాస్తవ్యుడు, రామకృష్ణ కాలనీ మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థిఅల్వాల కుమార్ గారైనరామకృష్ణ కాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడుదాదాపు గత ఐదు సంవత్సరాల నుండి సరైన డేట్ అఫ్ బర్త్ మరియు ఆధార్ కార్డు సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల ప్రాథమిక విద్యకు దూరమైన నిరుపేద కుటుంబాల (పిల్లలకు) విద్యార్థులకు ఆధార్ కార్డులు ఇప్పించే కృషి చేస్తూ అలాగేఆ పాఠశాల హెడ్ మాస్టర్ ఎం మహేష్, ఉపాధ్యాయ బృందం మరియు మండల ఎంఈఓ శ్రీనివాస్ గార్ల,గ్రామపెద్దలు సమక్షంలో ఈరోజు 12 మందికి నూతనంగా స్కూల్లో అడ్మిషన్ అయినా డ్రాప్ అవుట్ విద్యార్థుల ను చదువుకు ప్రోత్సహిస్తూ 12 బ్యాగులనుబుక్స్, పెన్ను ,పెన్సిల్, పలకలు, శార్పణర్ మొదలనవి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

## కుటుంబ వారసత్వ పార్టీలను దూరం వుంచండి

**● మా ప్రాణాలు తీశాకే... ప్రజల ఇండ్లపై దాడులకు వెళ్లండి ● హైడ్రా దాడులపై బీజేపీ సింగిల్ గానే ఉద్యమిస్తుంది ● కుటుంబ వారసత్వ పార్టీలంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ ● తమిళనాడులో తండ్రి సీఎం...కొడుకు డిప్యూటీ సీఎం ● కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకేసహా కుటుంబ పార్టీల్లో కార్యకర్తలకు ముఖ్య పదవులివ్వరా?**

**● కరీంనగర్‌లో మంత్రి బండి సంజయ్ కుమార్**




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** అవినీతి, కుటుంబ రాజకీయాలు, వారసత్వం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడితే, మూసీ సుందరీకరణ పేరుతో రూ.లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి అవినీతికి తెరదీస్తోందన్నారు. అయ్యప్ప సొసైటీ అక్రమాల కూల్చివేత పేరుతో హడావుడి చేసిన బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడితే.... ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు హైడ్రా కూల్చివేతల పేరుతో సంపన్నుల నుండి వసూళ్లు చేసే తంతుకు తెరదీశారని అన్నారు. హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల ఇండ్లను కూల్చివేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ విషయంలో బీజేపీ ప్రజలకు ఆయుధంగా మారబోతోందని, తమ ప్రాణాలను అడ్డు పెట్టి అయినా ప్రజల ఆస్తులను కాపాడతామన్నారు. తమ ప్రాణాలను తీసిన తరువాత పేదల ఇండ్లపైకి హైడ్రా దాడులు చేసుకోవాలన్నారు. హైడ్రా తీరును దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ఈరోజు కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హైడ్రా దాడులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతి పై నిప్పులు చెరిగారు. తమిళనాడులో డీఎంకే కుటుంబ రాజకీయాలను సైతం తూర్పారపట్టారు. ఏమన్నారంటే....బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతితో కంపు కొడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో మరో రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి తెరదీసింది. జీతాలకే పైసల్లేక అల్లాడుతుంటే మూసీ ప్రక్షాళన పేరుతో అప్పు తెచ్చి దోచుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రజల చేతికి చిప్ప చేతికిచ్చి బిచ్చగాళ్లను చేసే పరిస్థితికి తీసుకొస్తున్నరు.చెరువులు, కుంటలను అక్రమించి సంపన్నులు నిర్మించిన భవనాలను హైడ్రా కూల్చివేస్తుందని భావించినం. కానీ పేద, మధ్య తరగతి ప్రజల ఇండ్లను కూల్చి వాళ్లకు నిలువ నీడలేకుండా చేస్తోంది. హైడ్రా తీరు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొరివితో తలగొక్కోంటుంది. ప్రభుత్వమే అన్ని అనుమతులిచ్చిన తరువాతే బ్యాంకు లోన్లు తీసుకుని ప్రజలు ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు ఆ ఇండ్లను కూల్చి నిలువ నీడలేకుండా చేస్తే ప్రజలు ఏమైపోవాలి? ఎట్లా బతకాలి? హైడ్రా తీరును చూసి దేశవ్యాప్తంగా జనం అసహ్యించుకుంటున్నారు.బీజేపీ వారసత్వ, కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకం. కష్టపడే కార్యకర్తలను, జెండా మోసిన కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే పార్టీ. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరుతున్నా.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం: భూపాలపల్లి. జిల్లా ఎస్పీ



**చిట్యాల,సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ అనివార్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన ఇనుగాల పాపిరెడ్డి, ఆర్ఎస్ఐ జలాలుద్దిన్ ఏ ఆర్ ఎస్ఐ పోరెడ్డి రాజిరెడ్డి, ఏ ఆర్ ఎస్ ఐ రాయభారపు శ్రీనివాసులు ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్‌లు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో ఎస్పీ కిరణ్ ఖరే గారి ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని పేర్కొన్నారు.. పదవీ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం రిటైర్ అవుతున్న పోలీసు అధికారులను ఎస్పీ గారు పూలమాలలువేసి, శాలువాతో సత్కరించి, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి. బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, శ్రీకాంత్, రత్నం,కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సి రెండు విభాగాల్లో మళోత్ నరేష్‌కు జిల్లా మొదటి స్థానం



**బయ్యారం, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం మండలంలోని కస్థూరీ నగరం పంచాయతీ పరిదిలో గిరిజన విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చుని నిరూపించాడు. రెండు కేటగిరిలలో ఉద్యోగ అవకాశం పొందాడు.వివరాల్లోకి వెలితే మళోత్ నరేష్ మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను ,అదే విధంగా సెకండరీ గ్రేడ్ టీచర్ జిల్లా ఎస్టీ క్యాటగిరి ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు .1నుండి 7వ తరగతి వరకు కస్తురి నగరంలో, 8 నుండి 10 వరకు ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజీ,డి ఇడి - సిటిఈ భద్రాచలంలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ (నిజాం కాలేజీ)లో,బీఈడి కాకతీయ యూనివర్సిటీ డిఆర్ఎస్ కాలేజీ (తొర్రూరు)లో చదివి 2024 డీఎస్సి రెండు విభాగల్లో ఉద్యోగం రావడంతో నరేష్ కు పలువురు అభినంధనలు తెలిపారు.

## భవానీ దీక్ష స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**● 11 రోజులపాటు రాజకీయాలకు పూర్తి దూరం**

**● పూర్తిగా మహాశక్తి అమ్మవారి సేవకే పరిమితమైన సంజయ్**

**● నేడు సంజయ్ తోపాటు వేలాది మంది భవానీ దీక్ష**

**● నిత్యం వేలాది మందికి అన్నదానం చేస్తున్న బండి సంజయ్**

**● పేద, ధనిక తేడా లేకుండా పైసా ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరూ దీక్ష చేపట్టేలా అన్నిరకాల ఏర్పాట్లు చేసిన కేంద్ర మంత్రి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆయనతోపాటు వందలాది మంది బీజేపీ కార్యకర్తలు, నాయకులు భవానీ దీక్ష చేపట్టారు. ఈరోజు నుండి విజయదశమి వరకు బండి సంజయ్ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. సామాన్య భక్తుడివలే మహాశక్తి అమ్మవారి సన్నిధిలోనే ఎక్కువ సమయం గడపుతూ అమ్మవారిని సేవిస్తారు.బండి సంజయ్ భవానీ దీక్ష చేపట్టడం 14వసారి. మహాశక్తి అమ్మవార్ల ఆలయ ప్రతిష్టాత్మక మహోత్సవం సందర్భంగా 2011లో తొలిసారిగా బండి సంజయ్ 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆనాడుతో ఆయనతోపాటు మరో ఐదారుగురు మాత్రమే ఆనాడు దీక్ష చేపట్టారు. అధ్యాత్మకంగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ భవానీ దీక్ష చేపట్టాలనే ఉద్దేశంతో బండి సంజయ్ ప్రోత్సహిస్తున్నారు. ఖర్చుతో పనిలేకుండా, భవానీ దీక్ష చేపట్టాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. మరోవైపు ముగ్గురు అమ్మలు కొలువైన (మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి) శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరగనున్నాయి. అక్టోబర్ 3న శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో నుండి శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభమై విజయ దశమి వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. భక్తులకు కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్మేళ శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**చిట్యాల, సెప్టెంబర్ 30(పీసిడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏ వై ఎస్ మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేయడం జరిగింది.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో పాటు మహానీయుల సిద్ధాంతాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు దళితులైన SC,ST, BC మైనారిటీల కులాల వారు సంఘటితంగా ఏకం కావాలన్నారు అలాగే 1976లో అంబేద్కర్ సంఘం ఏర్పడిందని , నేటి వరకు 48 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ మండల ఉపాద్యక్షులు కట్కూరి శ్రీనివాస్ నాయకులు పుల్ల ప్రతాప్ కనకం తిరుపతి,గురుకుంట్ల కిరణ్ , పర్లపెల్లి కుమార్ పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**నర్సింహులపేట, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్య న్యూస్):** నర్సింహులపేట మండల కేంద్రంలో గల, ఆదర్శ పాఠశాలలో 2013-2024 వరకు విద్యా బోధన చేసి విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులు ప్రజ్ఞ పాటవాలు నేర్పించి ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు 2017-2020 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం విద్యానభ్యసిస్తున్నవారు వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు చెబుతూ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులకు పాఠశాలకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఉపాధ్యాయులు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ ఆనందబాబు,మల్లేష్,కృష్ణ జ్యోతి, నాగరాణి,లక్ష్మీ ప్రసన్న,విగ్నేష్, యాకూబ్,నర్సయ్య చారి, రఘుపతి,విశాల,మోహన్ రావు, ఉషారాణి,పణి కుమార్,నవీన్ కుమార్, యాకయ్య,2017-2018 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన ఎర్ర నిఖిల్ కుమార్, బట్టు పాల్ చరణ్ ,ఏరనాగి కుమారస్వామి, గుడ్దేటి దిలీప్ ఎరనాగి శ్రేయ గండి ముని ప్రసన్న మేకల మనీషా రేఖ మానస మాలోతు దీపిక 2019-2020 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఎర్ర దిలీప్ కుమార్, శివ సాయి, శ్రావణ్, మురళి,సిద్ధూ మొదలగువారు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన చిలక బత్తిని రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# యువకుల మరణం సాధారణమే..

### - ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరెటరీ రిపోర్ట్‌తో నిజా నిర్ధారణ



**నర్సింహులపేట, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూ బాబాద్ జిల్లా నర్సింహుల పేట మండలంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన యువకుల మరణం పాతకులకు విధితమే నర్సింహుల పేట మండలం రామన్న గూడెంలో జూన్ 10 వ తేదీన మిత్రుల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ముగ్గురు యువకులు అస్వస్థతకు గురైన ఘటనలో బోగోజు శ్రవణ్,ఎస్ కె రహీమ్ మృతి చెందటం తో మరణాలపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి.పోలీస్ వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్ సైన్స్ లాబా రెటరీ వరంగల్ వారు యువకుల శరీరం లో ఎలాంటి విషపూరిత పదార్థాలు లేవని..సాదారణ మరణాలుగానే నిర్ధారించారని .. పత్రిక సమావేశంలో నర్సింహులపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ ప్రకటించారు.

# హోరాహోరీగా ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల అండర్ 19 రెస్లింగ్ క్రీడా పోటీలు



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని స్థానిక రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ లో ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల రెస్లింగ్ క్రీడా పోటీలు అండర్ 19 బాలుర, బాలికల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జి.మధు జాన్సన్ హాజరై పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి పోటీల్లో పాల్గొన్నారు, హోరాహోరీగా క్రీడా పోటీలు సాగాయి. పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేశారు. ఈ క్రీడా పోటీలలో నిర్వాహకులుగా ఎండి. కరీమ్, వంశి, మార్కండేయ చందూర్, వసంత, తదితరులు పాల్గొన్నారు. విజేతలలో ఫ్రీ స్టైల్ బాలూరు కె.రాజరథం T-SWRS రుకన్‌పోర్, పి-విజయ్ కుమార్, కె-ప్రేతేష్ కుమార్, బి-రోహిత్, కె.రాజు GJC (ఆర్ట్స్ అండ్ కామర్స్) కరీంనగర్, సి.హెచ్ ఆదిత్య ట్రినిటీలు, మరియు గ్రీకో-రోమన్ బాలూరులలో బి.నరసింహ TSWRS రుకన్‌పోర్, ఎన్.దినేష్, జె.అభిలాష్, టి.సిద్దార్థ, కె.అజయ్, వి.రాఘ చారావ్ రెడ్డి, కె.రాజు, బి. సంజన MJP ఎల్ఎండి వున్నారు.

# హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ మెన్, ఉమెన్స్ సెలెక్షన్స్ ట్రైల్స్

**కరీంనగర్, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబెద్కర్ స్టేడియం గ్రౌండ్ లో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మెన్, ఉమెన్స్ సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించడం జరిగింది, ఇందులో సుమారు 250 మంది పైగా పాల్గొన్నారు, సెలెక్ట్ అయినా క్రీడాకారులకు వచ్చే నెల 09 నుండి 11 వరకు రంగారెడ్డిలో జరిగే 53 వ రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు మరియు బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా DYSO శ్రీనివాస్ గౌడ్, మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మోడెం సురేష్ ,సంయుక్త కార్యదర్శి నామిలకొండ ప్రభాకర్, హ్యాండ్బాల్ కోచ్ మూల వెంకటేష్, దాసరి మల్లేష్,పెద్దపల్లి సురేందర్ ,సిరిసిల్ల కృష్ణహరి,PD/PETలు రాజు, తిరుమలేష్, విజయ్, సూర్య,అమర్,సాయి,శివాజీ,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.





# మోటె చిరంజీవికి గౌరవ డాక్టరేట్

**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, గాయకుడిగా కాలమిస్ట్ గా రాణిస్తూ, ప్రార్థించే పెదవులకన్నా, సేవ చేసే చేతులు మిన్న అనేటువంటి దృక్కోణంతో గత 20 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తూ 2017 లో మదర్ ఫౌండేషన్ స్థాపించిన, మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో అలాగే మదర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ, ప్రభుత్వేతర అధ్యాపకులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, సామాజిక వేత్తలకు, స్వచ్ఛంద సంస్థ సేవాప్రతినిధులకు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచినటు వంటి వారికి, పలు అవార్డులు ఇస్తూ, సన్మానం చేస్తూ, తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు.. మ్మెటె చిరంజీవి. విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. సుమారుగా పది వరకు డాక్యుమెంటరీలను పొందుపరిచాడు.అన్నదాతకు ఆసరా, ఒత్తిడి లేని విద్యా, ఆత్మహత్యల నివారణకు యువతా మేలుకో వంటి డాక్యుమెంటరీలు ఎంతో గుర్తింపును ఇచ్చాయి.ఇవే కాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వివిధ రంగాలకు చెందినటువంటి కళాకారులకు, ప్రతిభ కనబరచి అటువంటి వారికి ,పలు రకాల అవార్డులు ఇస్తూ, షీల్డు, శాలువా ప్రశంసాపత్రాలతో మంత్రులతో ప్రభుత్వ అధికారులు గా ఉన్నత హోదాలో ఉన్నటువంటి వారితో సన్మానిస్తున్నారు.మదర్ ఫౌండేషన్ ద్వారా కొన్ని వందల సంఖ్యలో ఉచిత మెగా వైద్య శిభిరాలు, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి వివిధ రకాల అవార్డులతో సత్కరించారు. కరోనా కష్టకాలంలో కూడా నూటాయాభై మంది వలస కూలీలకు నలభై అయిదు రోజుల పాటు భోజన వసతి, వారు ఉండేందుకు వసతిని కూడా ఏర్పాటు చేశారు. ఎనభై వేల మాస్కులను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు ,పరీక్షలు రాసే విద్యార్థులకు, విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటు వంటి అధ్యాపకులకు అందజేయడం జరిగింది. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి మోటె చిరంజీవి సాధారణ ప్రయివేటు అధ్యాపకుడు తనకు వచ్చిన జీతంలో కొంత భాగాన్ని ఖర్చుచేస్తూ ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు .కరోనా కష్టకాలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, నర్సులకు ,డాక్టర్లకు, ఆశా వర్కర్లకు,పోలీసు సిబ్బందికి సైతం,జాతీయ



మహిళా దినోత్సవం సందర్భంగా నూటయాభైమందికి ఫ్రంట్లైన్ వారియర్స్ ను గుర్తించి వారికి ఉత్తమ సేవా పురస్కార అవార్డు తో సన్మానించారు.రెడ్డి ,మాజీ స్పీకర్ మధుసూదనాచారి వంటి వారితో ఘనంగా సన్మానించడం జరిగింది. ఒక మనిషిలో ఒక ఉద్యమకారుని చూడొచ్చు, ఒక కళాకారుని చూడొచ్చు, ఒక వ్యాఖ్యాతను చూడొచ్చు, ఒక అధ్యాపకుడిని చూడొచ్చు, ఒక గాయకున్ని చూడొచ్చు , ఒక విశ్లేషకుల్ని చూడొచ్చు కానీ మ్మెటె చిరంజీవి అన్నీ కలగలిపిన ఒక మహోన్నత వ్యక్తిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి గా, అనేకమందికి సేవ చేస్తూ సేవాతత్పరుడిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.అంతేకాకుండా సమాజహిత రచనలు చేయాలనే దృక్పథంతో అనేక సంపాదకీయ రచనలు చేశారు .తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయలకు ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఆవశ్యకతను బతుకమ్మ పండుగ సందర్భంగా విడియో పాటలను రూపొందించారు.అంతేకాక చిరంజీవి సేవను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు పలు అవార్డులను ఇవ్వడం జరిగింది. పద్దెనిమిది వరకు ఇంటర్నేషనల్ అవార్డులు ,డెబ్బై వరకు జాతీయ అవార్డులు ,వందకు పైగా రాష్ట్ర స్థాయి అవార్డులు పొందారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబా పూలే, మదర్ సేవారత్న , ఉత్తమ సేవా పురస్కార్, కళారత్న, కాళోజీ అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డ్, వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్,వండర్ బుక్ అఫ్ రికార్డ్ ,తెలుగు బుక్ అఫ్ రికార్డు వంటివి అనేకం పొందడం జరిగింది. గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు కోసం 1000 మందితో ఇంటర్నేషనల్ లంబాడీ డాన్స్ ఫెస్టివల్ ను మ్మెట్ట మ్మెదటిగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇవేకాకుండ



సుద్దాల అశోక్ తేజ,అర్ పి పట్నాయక్, జేడి లక్ష్మినారాయణ, మాజీ గవర్నర్ రోషయ్య వంటి ప్రముఖుల చేతుల మ్మిదుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఇంతటి అకుంటిత దీక్షతో పనిచేస్తు తనకు రేడియో స్టేషన్ లో వచ్చిన జీతంతో అనేక సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. సమాజ హితం కోసం పని చేస్తున్నటువంటి సామాజికవేత్తకు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూ ఎస్ ఎ ) వారు మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవిని గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రమేష్ చేతులమీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న అవార్డు గ్రహీత మోటార్ చిరంజీవి మాట్లాడుతూ.. ఈ డాక్టరేట్ అవార్డు నాలో బాధ్యతను పెంచిందని, మునుముందు మరిన్ని ఉన్నత సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తి నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి, కన్నడ నటుడు అశోక్,షేక్ హుస్సేన్,పర్వీన్,నాగ స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆర్డర్‌తో నాకు సంబంధం లేదు..నేను చెప్పిందే వేదం

- భూతగాదాలలో తాసిల్దార్ వ్యక్తిగత జోక్యం
- డబ్బులు ఇస్తే చాలు ఎవరికైనా రక్షణ కల్పిస్తా!?
- హైకోర్టు ఆర్డర్ నాకు సంబంధం లేదు. చస్తే చావండి
- కురవి తాహసిల్దార్ చెప్పిందే ఫైనల్..! అట
- న్యాయం కోసం వెళ్లిన బాధితులపై... బూతు పురాణం
- పురుగుల మందు తాగి చచ్చిపోండని ఉచిత సలహా
- తహసిల్దార్ వ్యాఖ్యలపై మహబూబాబాద్ కలెక్టర్ కు ఫిర్యాదు
- తహసిల్దార్ పై హైకోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలి
- కలకలం రేపుతున్న తహసిల్దార్ పై ఫిర్యాదు
- గిరిజన రైతులపై జులుం ఎంటి??
- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**కురవి, సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** భూవివాదంలో సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తనకు సంబంధం లేదని కురవి తహసిల్దార్ ఉప్పల సునీల్ రెడ్డి అన్నారని బాధిత గిరిజన రైతులు తేజావత్ రాందాస్, ఉంమ్ల లు ఆరోపించారు. ఇదే మండలంలోని నారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 131 లో తమకు వారసత్వంగా 30 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుంటున్నామని అట్టి భూమిపై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బంధువుల కన్ను పడడంతో భూమి మొత్తం తమదేనంటూ ప్రతివాదులు తేజావత్ సతీష్ ఇతర వ్యక్తులతో తప్పుడు హద్దులను సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించి కేసు నంబర్ OS 102/2024 I.A




03/2024 ద్వారా తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగిందని ఇంజక్షన్ ఆర్డర్ అమలు కొరకు తహసిల్దారు ఉప్పల సునీల్ రెడ్డి తో పాటు ఎస్సై బైరు గోపి కలిసి భూమిపై వచ్చి అట్టి భూమిలో బాధితులు వెళ్ళవద్దని తమకు ఆదేశించారని అప్పటినుండి అట్టి భూమిపై బాధితులు వెళ్లకుండా అధికారుల గౌరవ మేరకు ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో భూమి కబ్జాకు గురైందని కబ్జాదారులకు రక్షణ కల్పించవద్దంటూ తెలుపగా అవేమీ పట్టించుకోకుండా భూ ఖబ్జాదారులకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బంధువులకు రక్షణ కల్పించారు. దీంతో మీరు కూడా కోర్టులను ఆశ్రయిస్తే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రక్షణ కల్పిస్తామని మోఖా పై వచ్చిన అధికారులు తమకు హామీని ఇచ్చారన్నారు. మూడు నెలల తర్వాత బాధితులు తేజావత్ రాందాస్, ఊమ్లా సోదరులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా అట్టి భూమిపై తెలంగాణ హైకోర్టు ఆర్డర్ CRP 2896/2024 ఆదేశాలు ఇచ్చినప్పటికీ హైకోర్టు ఆదేశాలతో నాకు సంబంధం లేదని నేను మొఖాపై ఏదైతే చెప్పాను అదే ఫైనల్ అంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తహసిల్దార్ అక్రమంగా శంకర్ నాయక్ బంధువుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్లు బాధితులు ఆరోపించారు. అయితే ఎవరి హద్దులను వారికి చూపించి సమస్య పరిష్కారం చేయాల్సిందిగా బాధితుల పక్షాన ఉమ్ల కుమారుడు తాహాసిల్దార్ ఉప్పల సునీల్ కుమార్ రెడ్డిని కలిసి ఇద్దరు పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించాలని వేడుకొనుగా సదరు పెద్దమనుషుల ఆధ్వర్యంలోనే పరిస్థితి తీవ్రతరంగా ఉన్నదని తాము సర్వే చేసి ఎవరి హద్దులు వాళ్లకు చూపించాలని చెప్పారు దీంతో అట్టి వివాదం కేసులో ఉన్నందున కోర్టు ఆదేశాలు తీసుకొస్తే పటిష్టంగా అమలుపలస్తానని చెప్పడం జరిగిందన్నారు, జరిగిన పరిణామాల్లో భాగంగా తమకు హైకోర్టు ఆదేశాలు స్టే ఆర్డర్ వచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం జరిగింది. హైకోర్టు ఆదేశాలనే పక్కన పెడతారా అంటూ పలువురు విస్మయానికి గురి అవుతున్నారు. ఈ విషయమై సోమవారం తాహసిల్దార్ కార్యాలయానికి బాధితుడు రాందాస్ వెళ్లగా ఆయనపై తాహసిల్దార్ విషం కట్టినట్లు మాట్లాడుతూ కులాహంకార ధోరణితో మాట్లాడినట్లు బాధితుడు రాందాస్ తెలిపారు. ఈ విధంగా తహసిల్దార్ గిరిజన రైతులపై నివారించి బూతు పురాణాలు అందించిన సునీల్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు తెలిపారు. **తాహసిల్దార్ సునీల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు:**జరిగిన ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ని సోమవారం ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. న్యాయం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వెళితే పురుగుల మందు తాగి చచ్చిపోండని ఉచిత సలహా ఇస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాహసిల్దార్ సునీల్ రెడ్డిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆవేదన వెళ్లగక్కారు. ఈ ఘటనపై కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు వారు తెలిపారు.

# రైతులను రోడ్డుకీడ్చిన ఘనత బిజెపిది

- వీరు రైతుల గురించి మాట్లాడడమా
- బిజెపి నేతల ధర్నాపై మండిపడ్డ తుమ్మల

**హైదరాబాద్,సెప్టెంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి.. కాశీకి పోయినట్లుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రైతులను రాజధాని వీధులకు ఈడ్చిన ఘనత బిజెపిదన్నారు. రైతు చట్టాలతో ఎంతమంది ఉసురు తీసారో చెప్పగలరా అని ప్రశ్నించారు. చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదని భాజపా నాయకులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు కాదు కదా.. గత పదేళ్లలో పెరిగిన ఖర్చులతో పోల్చుకుంటే నికర ఆదాయం పెరగని వాళ్లందరి సమాచారం మీ దగ్గర ఉందా? స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేసి.. రైతులను ఆదుకోవాలంటూ రాజధాని వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్న వారి విజ్ఞప్తులను ఎప్పుడైనా పట్టించుకున్నారా? భాజపా పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ చేసి చూపించగలరా? రూ. లక్షల కోట్లు ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తల నుంచి నిధులు రికవరీ చేసి దేశవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ చేయగల నిబద్ధత మీకుందా? కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు భరోసా కల్పించే బాధ్యత మాది. ఇప్పటికే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించాం. పంటలన్నింటికీ మద్దతు ధరకే కొనుగోలు చేసేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తుమ్మల పేర్కొన్నారు.



# కలిసి పనిచేస్తే అభివృద్ధి

- మీ మనసులోని మలినాన్ని క్లీన్ చేసుకోండి
- స్వచ్ఛత'ను జీవన విధానంగా మార్చుకోండి
- మహాత్ముడి ఆలోచనలను అమలులో భాగమే "స్వచ్ఛతా హీ సేవా"
- ప్రపంచమంతా చర్చ జరిగేలా మోదీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాల అమలు
- పరిశుభ్రతలో కరీంనగర్ కార్మికుల క్రుషి భేష్
- స్మార్ట్ సిటీ నిధుల్లో రాష్ట్ర వాటా ఇవ్వండి
- ఎన్నికల వరకే రాజకీయాలు...
- ఆ తరువాత రాజకీయాలు చేస్తే ప్రజలు నష్టపోతారని గుర్తుంచుకోండి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** "ప్రతి ఒక్కరినీ నేను కోరేదొక్కటే. మనుసు మంచిగుంటే మంచి ఆలోచనలు వస్తాయి. సమాజానికి మంచి జరుగుతుంది. అందుకే ముందు మనసులో పేరుకుపోయిన మురికి కంపును తొలగించుకోండి. మానవ సేవ మాధవ సేవ అనే గాంధీ మాటలను ఆచరించండి. స్వచ్ఛత జీవన విధానంగా మార్చుకోండి."అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. స్వచ్ఛత విషయంలో కరీంనగర్ శానిటేషన్ సిబ్బంది చేస్తున్న క్రుషి మరువలేనిదన్నారు. సఫాయి కార్మికుల క్రుషి వల్లే శానిటేషన్ విషయంలో కరీంనగర్ కు జాతీయ స్థాయిలో మంచి పేరొచ్చిందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివ్రుద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. అందులో భాగంగానే స్మార్ట్ సిటీ మిషన్ నిధులను మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ ను విడుదల చేసి అభివ్రుద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తేనే అభివ్రుద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల తరువాత కూడా రాజకీయాలకే పరిమితమైతే ప్రజలు నష్టపోతారని అన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేసిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పేయి, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి సప్తగిరి కాలనీలో బండి చీపురుపట్టి ఊడ్చారు. పారపట్టి చెత్తను ఏరివేశారు. మురికి ప్రదేశాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...స్వచ్ఛభారత్ మిషన్ ను ప్రారంభించి 10 ఏళ్లు. మన ఇంటితోపాటు మన పరిసరాలు బాగుంటేనే సమాజం బాగుంటుందన్నదే మహాత్మాగాంధీ ఆలోచన. స్వచ్ఛత, పరిశుభ్రతను ఓ జీవన విధానంగా మార్చుకోవాలనే మహాత్ముడి ఆలోచనలు, ఆశయాలకు ప్రతిరూపంగా మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు 2014లో 'స్వచ్ఛ భారత్ మిషన్' ను ప్రారంభించారు. 10 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛభారత్ దివస్'ను జరుపుకుంటున్నాం. అందులో భాగంగానే 'స్వచ్ఛతా హీ సేవ 2024'పేరిట అనేక సేవా కార్యక్రమాలను ఇక్కడ నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. 'చెత్త రహిత భారత దేశం' లక్ష్యంగా మోదీ గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 5 లక్షల దర్టీ స్పాట్ (మురికి ప్రదేశాలు) గుర్తించి వాటిని పూర్తి పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంగా "స్వచ్ఛతా డ్రైవ్" పేరుతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. కరీంనగర్ ను పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ సిబ్బంది చేస్తున్న క్రుషి చాలా ఉంది. వాళ్లు చేస్తున్న సేవ చాలా గొప్పది. అంతకుముందు మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ కార్పొరేషన్ అభివ్రుద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కేంద్రం సహకారంతోన స్మార్ట్ సిటీ నిధులొచ్చాయని, కరీంనగర్ అభివ్రుద్ధి చేస్తున్నామని వై తెలిపారు. బండి సంజయ్ ఆధ్వర్యంలోనే మిగిలిన పనులన్నీ పూర్తి కావాలని, కరీంనగర్ అన్ని విధాలా అభివ్రుద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# హైడ్రా బాధితులంతా తెలంగాణ పేదలే

- సిఎం రేవంత్‌పై ముందు కేసులు పెట్టాలి
- బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ విమర్శలు

**హైదరాబాద్, సెప్టెంబరు 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మూసీ–హైడ్రా వ్యవహారంలో నిజమైన బాధితులు తెలంగాణ పేద ప్రజలు అని.. అసలు నిందితుడు సీఎం రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మూసీ పేరుతో లూటీకి ప్లాన్ చేసి.. అడుగడుగునా జుగుప్సాకరమైన భాష వాడిన సీఎం రేవంత్ రెడ్డిపై ముందు కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులను సీఎం ఇంటి మీదకు పంపించండి.. పేదల ఇళ్లకు కాదని తెలంగాణ పోలీసులకు సూచించారు. హైడ్రా వ్యవహారంతో నష్టపోయిన బాధితులు సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వీడియోలను షేర్ చేశారనే ఆరోపణలతో కల్వకుర్తి మండలం కడ్తాలలో బీఆర్ఎస్ కార్యకర్త నరేశ్‌ను అరెస్టు చేయడంపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రి పోలీసులను కడ్తాలకు పంపి నరేశ్‌ను అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. నరేశ్‌తో పాటు అతని మిత్రులకు చెందిన 4 ఫోన్లను అక్రమంగా గుంజుకున్నారని మండిపడ్డారు. బీఎన్ఎస్ఎస్ 35(3) యాక్ట్ ప్రకారం నరేశ్‌ను బెయిల్‌పై రిలీజ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ ఇంకా విడుదల చేయట్లేదని అన్నారు. అందుకే పోలీస్ స్టేషన్‌కు వచ్చామని వివరించారు. నరేశ్ ఒక్కడినే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమంది పేద ప్రజలపై రాత్రికి రాత్రే కేసులు పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇంకా ఎన్ని రోజులు, ఎంతమంది ప్రజలను ఇట్ల సతాయిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించే 66 ఐటీ యాక్ట్ చెల్లదని ముంబై హైకోర్టు చెప్పిన తర్వాత కూడా ఇంకా జ్ఞానోదయం కాలేదా అని మండిపడ్డారు.



# గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమం

- గ్రామాలలో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి
- గ్రామాలలో ఉన్న మంచినీటి ట్యాంకులను క్షుణ్ణంగా పరిశీలించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి
- మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీరు
- గ్రామాల్లో 100% మిషన్ భగీరథ నీరు అందించడం కాంగ్రెస్ లక్ష్యం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి







**సంగెం, సెప్టెంబర్ 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టారని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి పెట్టిందని,ప్రతీ గ్రామంలో రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని గ్రామ మంచినీటి సహాయకులు అవగాహనతో ప్రజలకు సేవలందించాలని కోరారు.గ్రామంలో మంచినీటి పైపులైన్‌ల నిర్వ హణ, వాటర్ నీటి నాణ్యత పరీక్షలు, క్లోరినేషన్ ప్రక్రి యపై నాలుగు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.గ్రామ సహాయకులకు శిక్షణ నిచ్చి గ్రామంలో ఏమైనా చిన్న చిన్న రిపేర్లు ఏవైనా వస్తే వాటిని గ్రామ సహాయకులు రిపేర్ చేసుకోవాలన్నారు.గ్రామాల్లో స్వచ్ఛ మైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామ ప్రజలకు సరఫరా చేసే మంచినీరు కలుషితం కాకుండా ప్రజలకు అందించాలన్నారు. గ్రామాల్లో 100% మిషన్ భగీరథ నీరు అందించాలని లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు, ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టారని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన ,స్వచ్ఛమైన నీరు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకట్టకుండా, సమన్వయంగా చేపట్టాలన్నారు.గ్రామాల్లో ఎక్కడ మురుగునీటి నిల్వలు ఉండకూడదని, ఎప్పటికప్పుడు తొలగించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,నిర్లక్ష్యం వహిస్తే తద్వారా దోమలు వృద్ధి చెంది వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ







- మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది
- మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు
- దేశ ఆర్థిక పరిస్థితిని మార్చే స్థాయికి ఎదిగిన మహిళలు
- పట్టుదలతో నిజాయితీతో పని చేస్తే అభివృద్ధి సాధ్యం
- మహిళలు ఆర్థికంగా బలపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**సంగెం, సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల కేంద్రంలో సోమవారం శాంతి మండల సమైక్య మహిళా ప్రగతి భవనం లో నిర్వహించిన శాంతి మండల సమైక్య 18 వ వార్షిక మహాసభలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని ఆదిశక్తి పరాశక్తి మహిళా శక్తి అని అన్నారు.1994 కి పూర్వం మహిళలు ఒంటింటికే పరిమితమై భయటికి రావాలంటే భయపడే స్థాయి నుండి నేడు కుటుంబ ఆర్థిక పరిస్థితి తో పాటు దేశ ఆర్థిక పరిస్థితిని మార్చే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు పట్టుదలతో నిజాయితీతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని మహిళా సమైఖ్యల అభివృద్ధికి తాను అన్నివిధాల సహకరిస్తానని అన్నారు.శాంతి మండల సమైక్య మహిళా ప్రగతి కి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వార్షిక ప్రణాళిక ఆమోదంలో భాగంగా సంస్థ గత నిర్మాణం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, మహిళా శక్తి, అమ్మ దర్శ పాఠశాల కమిటీ బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తాసిల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీవో రవీందర్ ఆంధ్ర బ్యాంక్ యజమాన్యం మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి ఏపీఎం కిషన్ సిఏలు సిసిలు మహిళా సంఘ అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

